Code : 007

# FIRST TERM SUMMATIVE ASSESSMENT

## (APR '2010 – SEP '2010) SEPTEMBER 2010

## SAMPLE QUESTION PAPER

## CLASS — IX

## SUBJECT —TELUGU

**Time : 3 Hrs.** **Max. Marks — 80**

---

భాగం ' ఎ '

**1.** కింది గద్యాంశాన్ని చదివి, దిగువ నీయబడిన సమాధానాల్లో సరియైన దానిని ఎన్నుకొని రాయండి. **5 x 2 = 10**

పాటలీపుత్రం సమారు వెయ్యేళ్ళ పాటు మగధరాజ్యానికి రాజధానిగా వర్థిల్లింది. మహానగరంగాను, సుందరమైన నగరంగాను ప్రఖ్యాతి చెందింది. అది ఈనాటి బీహార్ లోని పాట్నా వద్ద ఉండేది.

క్రీ.. పూ.. 493 లో బింబిసారుని తరువాత రాజ్యాధికారానికి వచ్చిన అజాత శత్రుడు ఈ నగర నిర్మాణానికి నాంది పలికాడు. ఒక చిన్న కోటను కట్టి దానికి పాటలీ గ్రామం అని పేరు పెట్టాడు. గంగ, సోన నదుల సంగమ ప్రాంతంలో పాటలీ గ్రామం ఉండుటవల్ల దానికి ప్రాముఖ్యం వచ్చింది. ఆ రోజులలో నదులే రవాణాకు రాకపోకలకు, జన సాంద్రతకు ఆలవాలంగా ఉండేవి. తరువాత మౌర్యుల కాలంలో పాటలీపుత్రం పేరుతో మహానగరంగా అభివృద్ధి చెందింది. మౌర్యుల నుండి గుప్తులవరకు మగధరాజ్యానికి రాజధానిగా విలసిల్లింది. "కధాసరిత్సాగరం" అనే గ్రంథంలోని అంశాలను బట్టి ఆనాటి పాటలీ పుత్రం పుష్పాలకు, సంస్కృతికి, విజ్ఞానానికి, సంపదలకు, లలితకళలకు నిలయమని చెప్పవచ్చును. అశోకుని కాలంలో ఈ నగరమెంతో అభివృద్ధి చెందింది. రాజమందిరాలు, స్తూపాలు ఎన్నో నిర్మింపబడినవి. ఈ నగరంలోని సౌధాలు ప్రపంచంలోని అతి సుందరమైన రాజగృహాలకన్నా మిన్నగా ఉన్నాయని అన్నాడు. "పాహిమాన్" అనే చైనా యాత్రికుడు, మనదేశంలోని ఆనాటి ప్రఖ్యాత పట్టణాలైన వైశాలి, ఉజ్జయిని వారణాసిల కంటే పాటలీపుత్రం గొప్పగా ఉండేది. అందువల్లే ప్రపంచ నగరాలన్నిటికీ పాటలీపుత్రం మహారాణి వంటిది అని పేరు పొందింది. ఈ నగర అవశేషాన్ని ఇంగ్లీషు పురాతత్వ శాస్త్రజ్ఞులు స్పూనర్, వాడెల్ త్రవ్వి వెలికి తీశారు.

ప్రశ్నలు:-

**i.** కథాసరిత్సాగరంలో పాటలీపుత్రం వేటికి నిలయమని చెప్పబడింది?

అ) పుష్పాలకు, నాటకాలకు, కావ్యాలకు, విజ్ఞానానికి.
ఆ) పుష్పాలకు, సంస్కృతికి, విజ్ఞానానికి, సంపదలకు.
ఇ) పుష్పాలకు, సంస్కృతికి, సంగీతానికి, లలితకళలకు.
ఈ) పుష్పాలకు, జనాభాకు, యుద్ధాలకు, సంపదలకు.

**ii.** పాటలీపుత్ర నగర నిర్మాణానికి నాంది పలికిన రాజెవరు?

అ) శ్రీకృష్ణదేవరాయలు
ఆ) బింబిసారుడు
ఇ) అజాతశత్రుడు
ఈ) అశోకుడు

**iii.** పాటలీపుత్ర నగర అవశేషాన్ని వెలికి తీసిన పురాతత్వ శాస్త్రజ్ఞులు ఎవరు?

అ) స్పూనర్, వాడెల్ లు
ఆ) బింబిసారుడు, అజాతశత్రుడు
ఇ) అశోకుడు, శ్రీకృష్ణదేవరాయలు
ఈ) రామానుజం, న్యూటన్.

**iv.** పాటలీపుత్రం ఏయే నదుల సంగమ ప్రాంతంలో ఉంది?

అ) గంగా, యమున
ఆ) గంగా, కృష్ణ
ఇ) గంగా, సోనా
ఈ) గంగా, గోదావరి

**v.** పాటలీపుత్రం ఏ నగరాల కంటే గొప్పగా ఉండేది?

అ) ఉజ్జయిని, అమరావతి.
ఆ) వారణాసి, హైదురాబాదు.
ఇ) ఉజ్జయిని, మైసూరు
ఈ) ఉజ్జయిని, వారణాసి.

భాగం 'బి'

**2.** రక్తదాన అవసరాన్ని తెలియజేస్తూ మిత్రునికి లేఖ రాయండి. **1 x 8 = 8**

**3.** ఈ కింది వాటిలో ఏదేని ఒక దానిని గురించి నూట ఎనభై పదాలకు మించకుండా వ్యాసం రాయండి. **1x10=10**

i. జాతీయ సమైక్యత
ii. మాతృభాషలో విద్యాబోధన
iii. ప్రసార సాధనాలు.

భాగం 'సి'

**4.** కింది సూత్రం చదివి, ప్రశ్నల కింద ఇచ్చిన నాలుగు సమాధానాల్లో సరైన ఒక సమాధానం గుర్తించి రాయండి. **4 x 1 = 4**

సూత్రం : క్త్వార్థంబైన ఇత్తునకు సంధి లేదు.

**i.** 'క్త్వార్థం' అనగా--

అ) వర్తమాన అసమాపక క్రియ ఆ) భూతకాలిక అసమాపక క్రియ
ఇ) భూతకాలిక సమాపక క్రియ ఈ) వర్తమాన సమాపక క్రియ

**ii.** పై సూత్రం ఏ సంధి?

అ) ఇకారసంధి ఆ) ఉకారసంధి
ఇ) అకారసంధి ఈ) పై మూడూ కావు.

**iii.** ఈ సూత్రానికి ఉదాహరణ

అ) ఏమంటివి ఆ) రామయ్య
ఇ) సోముడితడు ఈ) వచ్చియిచ్చెను

**vi.** 'ఇత్తు' అనగా __

అ) దీర్ఘ ఇకారం ఆ) హ్రస్వ అకారం
ఇ) హ్రస్వ ఇకారం ఈ) హ్రస్వ ఉకారం

**5.** కింది పదాలను చదివి, వాటి దిగువ ఇచ్చిన సరైన పర్యాయ పదాలను గుర్తించి రాయండి. **2 x 1 = 2**

**i.** భూసురులు

అ) రాజులు, చక్రవర్తులు
ఆ) ద్విజులు, బ్రాహ్మణులు
ఇ) దేవతలు, అమరులు
ఈ) రాక్షసులు, అసురులు

**ii.** మందాకిని

అ) గంగ, యమున
ఆ) సరస్వతి, ఇందిర
ఇ) గంగ, భాగీరథి
ఈ) గంగ, సరస్వతి.

**6.** కింద ఇచ్చిన ప్రకృతికి వికృతి, వికృతికి ప్రకృతి పదాలను గుర్తించి రాయండి. **4 x ½ = 2**

**i.** సత్యము

అ) సత్తువ　　ఆ) సత్తెము
ఇ) సంఖ్య　　ఈ) నీరసము

**ii.** పుస్తకము

అ) పొత్తరము　　ఆ) పొత్తిక
ఇ) పొత్తము　　ఈ) పుట్టుక

**iii.** రతనము

అ) రక్తము　　ఆ) రక్కసము
ఇ) రాట్నము　　ఈ) రత్నము

**vi.** యమున

అ) జమున　　ఆ) యామిని
ఇ) రజని　　ఈ) యతనము

7. కింది పదాలకు సరైన వ్యతిరేక పదాలను గుర్తించి రాయండి. **4 x ½ = 2**

**i.** నమ్మకం

అ) మమకారం ఆ) అమ్మకం

ఇ) అపనమ్మకం ఈ) పెంపకం

**ii.** అడ్డం

అ) పొడుగు ఆ) నిలువు

ఇ) పొట్టి ఈ) దీర్ఘం

**iii.** అనేకం

అ) ఏకం ఆ) మొత్తం

ఇ) రెండు ఈ) అన్నీ

**vi.** శబ్దం

అ) సద్దు ఆ) ధ్వని

ఇ) అపశబ్దం ఈ) నిశ్శబ్దం

**8.** కింది జతీయాలలో రెండింటికి అర్థాలు రాసి, సొంత వాక్య ప్రయోగం చేసి రాయండి. **2 x 2 = 4**

i. తామర తంపర

ii. గుడ్డిలో మెల్ల

iii. అద్దం పట్టు

iv. నేతి బీరకాయ

**9.** కింది సామెతలలో మూడింటికి అర్థాలు రాయండి. **3 x 1 = 3**

i. మంత్రాలకు చింతకాయలు రాలవు.

ii. హనుమంతుని ముందర కుప్పిగంతులా?

iii. పెద్దలమాట చద్దన్నం మూట.

iv. అంత్యనిష్ఠురం కన్నా ఆది నిష్ఠురం మేలు.

v. పులిని చూసి నక్క వాత పెట్టుకొన్నట్లు

vi. అడగనిదే అమ్మయినా పెట్టదు.

## భాగం ‘ డి ’

**10** . కింది వానిలో ఒక ప్రశ్నకు జవాబు రాయండి. **1 x 4 = 4**

i. పాత తరానికి, కొత్త తరానికి ఉండే భేదాన్ని ముసలిరైతు తండ్రి తండ్రి ఎలా వివరించాడు?

ii . స్నేహితుని అమ్మాయి పాట కచేరి గురించి రాయండి?

**11.** కింది వానిలో ఒక ప్రశ్నకు క్లుప్తంగా జవాబు రాయండి. **1 x 2 = 2**

i. రచయిత చెప్పిన జీవిత సూత్రం ఏమిటి?
ii. శిషిద్ధాక్షరి అంటే ఏమిటి?

**12.** కింది వానిలో రెండింటికి అర్థ సందర్భాలు రాయండి. **2 x 3 = 6**

i. దెబ్బ దెబ్బ సెళ్ళాళ్ళదాకా మంచం పట్టాను
ii. భయ సంభ్రమాలూ కలిగించింది నాకది
iii. దాని తలా తోకా తేల్చ లేక పోయేరు
iv. అమ్మడం, కొనడం మారోజుల్లో యెరగం

**13.** కింది పద్యాలలో ఒక దానికి ప్రతి పదార్థం రాయండి. **1 x 8 = 8**

i.
ఆనందంబున నర్థ రాత్రములఁ జంద్రాలోకముల్ కాయఁగా
నానాసైకత వేదికాస్థలములన్ నల్దిక్కులన్ శంభుఁగా
శ్రీనాథున్ దరుణేందు శేఖరు శివున్ శ్రీకంఠునిన్ బాడుదు
స్మైనెల్లం బుల కాంకుర ప్రకరముల్ నిండార మిన్నేటిలోన్.

ii.
సకల సురైక వంద్యుడగు చక్రధరుండిదె నేడు దన్నును
ర్వికిఁగొనిపోవ వచ్చెనని వెక్కసమైన మనః ప్రభూతకౌ
తుకమునఁబోలె సంభ్రమముతో నటియించె నభీష్టవస్తుదా
యక తరు చక్రవర్తి యపుడాతత వాత విధూత శాఖమై.

**14.** కింది వానిలో ఒక ప్రశ్నకు జవాబు రాయుము. **1 x 4 = 4**

i. రాముడు శివధనుర్భంగం చేసిన విధానాన్ని తెలపండి.
ii. వ్యాసుడు కాశీవిడవడానికి అగస్త్యుడు ఊహించిన కారణాలేవి?

**15.** కింది వానిలో రెండింటికి సందర్భ వ్యాఖ్యలు రాయండి. **2 x 3 = 6**

i. ఇది చాల జులనక ; ఇది చాలఁబ్రాత.
ii. ఎట్టు పాసితి విశ్వేశు నిందుధరుని.
iii. వల్లభలు ప్రాణవిభుంబెడబాయ నేర్తురే?
iv. నాముద్దుతనయ నీ మహితాత్మున కిచ్చెద.

**16.** కింది వానిలో ఒక ప్రశ్నకు వ్యాస రూప సమాధానం రాయండి. **1 x 5 = 5**

i. రాయల కళాపోషణను వివరించండి ?
ii. సత్యలింగం నాయకర్ వ్యాపార దక్షతను తెల్పండి ?
iii. రాయల బాల్య విశేషాలను తెలపండి ?

*********************************